## క్లుప్తంగా

### ప్రత్యేక పూజలు చేసిన దద్దాల



పూజలు చేస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: పట్టణంలోని షిరిడీ సాయిబాబా దేవస్థానంలో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్చార్జి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దద్దాల నారాయణ మాట్లాడుతూ సాయిబాబా కృపతో నియోజకవర్గంలోని ప్రజలంతా సంతోషంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, కమిటీ నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

### రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

కనిగిరి రూరల్: ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ వైఎస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ అన్నారు. స్థానిక 11వ సచివాలయం పరిధిలో సచివాలయానికి రాలేని స్థల లబ్ధిదారులకు ఇంటి వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను జరిపించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ నివేశన స్థలాలు అందచేసినట్లు చెప్పారు. అడ్మిన్ లక్ష్మి, వెల్ఫేర్ కార్యదర్శి అశోక్, వీఆర్వో నిర్మల, వలంటీర్ పద్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### పేదలకు మెరుగైన వైద్యం



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ రేష్మి

జరుగుమల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందుతోందని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి జి.రేష్మి పేర్కొన్నారు. మండలంలోని చతుకుపాడు గ్రామంలో గురువారం 52 మందికి వైద్య పరీక్షలు మందులు అందజేశారు. కాలు విరిగి మంచానికే పరిమితమైన కసుకుర్తి మాలకొండయ్య, బ్రెయిన్ స్ట్రోక్‌తో మంచంలో ఇబ్బంది పడుతున్న గంగుల రామమ్మ నివాసాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, సీహెచ్‌ఓ మెర్సీ, పూజ, చంద్రిక, డీఈఓ స్వాతి, నారాయణ పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం సేవలు విస్తృతం



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వీసీ మారెడ్డి అంజిరెడ్డి

పామూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామమని వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ డాక్టర్ మారెడ్డి అంజిరెడ్డి అన్నారు. పామూరుని పువ్వాడి ఫంక్షన్ హాలులో గురువారం అక్షర జూనియర్ కళాశాల, డిగ్రీ, బీఈడీ కళాశాలల వార్షికోత్సవాలు కరస్పాండెంట్ కదిరి బాబూరంగారావు, సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ ఒంగోలులో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేడం ద్వారా గుంటూరుకు పోవాల్సిన అవసతరం తప్పిందన్నారు. ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వీసీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సీహెచ్ జయరామిరెడ్డి, యం.జయకుమార్, జాజం శ్రీనివాసులు, పట్నం రామబ్రహ్మం, సయ్యద్ రఫి పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అనూష

కొండపి(మర్రిపూడి): పోలియో రహిత సమాజమే ప్రభుత్వాల లక్ష్యమని, మార్చి 3వ తేదీ ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండపి మండలం పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి పి.అనూష ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కొండపి ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం పల్స్ పోలియోపై శిక్షణ సమావేశం నిర్వహించారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులు 3,748 మందిని గుర్తించామని, వీరికి మార్చి 3 నుంచి 5వ తేదీ వరకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ఎంఈఓ-1 కె.సురేఖ, ఎంఈఓ-2 పి.రామారావు, ఎంపీడీఓ ఆఫీసు ఏఓ ఎల్.బ్రహ్మయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.విక్టోరియారాణి, పెట్లూరు ఎంపీహెచ్ఈఓ ఎం.రవిబాబు, పీహెచ్ఎన్ ఆర్.రజని, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్‌తో బహుళ ప్రయోజనాలు



మెనూ పరిశీలిస్తున్న ఎంఈఓ కొండారెడ్డి

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న కెరీర్ గైడెన్స్ ద్వారా విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని డి.జి.పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. 10వ తరగతి పూర్తయిన తరువాత విద్యార్థులకు అందుబాటులో ఉండే వివిధ కోర్సుల గురించి వివరించారు. ఇంటర్మీడియెట్‌తోపాటు, ఒకేషనల్ వృత్తివిద్యా కోర్సులు, ఉపాధిఅవకాశాల గురించి తెలియజెప్పారు. టోఫెల్, బైజూస్, ఐఎఫ్‌పి ప్యానళ్ల వినియోగాన్ని పెంచాలని విద్యార్థులకు సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రీ పబ్లిక్ పరీక్షలు, పబ్లిక్ పరీక్షలపై తర్ఫీదునివ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. రానున్న 10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు సూచించారు.

## కందుల కొనుగోలు కేంద్రం వినియోగించుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పీసీపల్లి: కంది పంటను పండించిన రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఈవీ రమణ తెలిపారు. గురువారం స్థానిక ఆర్‌బీకే ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రభుత్వమే రైతుల దగ్గర నుంచి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని, ఎవరూ దళారులకు అమ్ముకోవద్దని తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ పోలు జయరామిరెడ్డి, మండల వ్యవసాయాధికారి జి. వెంకటస్వామి మారెళ్ల సర్పంచ్ పరిమి వెంకట్రావు ఉన్నారు.

## సీసీ రోడ్ల అభివృద్ధికి రూ.97 లక్షలు

కొండపి(మర్రిపూడి): కొండపి మండలంలోని పెద్ద కండ్లగుంట గ్రామంలో సిమెంట్ రోడ్ల అభివృద్ధికి ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి 97 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో పార్టీ నాయకులు, ప్రజల విజ్ఞప్తి మేరకు సిమెంటు రోడ్లను వెడల్పు చేయడంతోపాటు అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించానని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నానని, అతి త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

సీఎస్‌పురం (పామూరు): సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సెక్టార్ అధికారులు రాజాల కొండారెడ్డి, జి.సంజీవి, ఆర్.శ్రీనివాసాచారి తెలిపారు. గురువారం సెక్టార్ అధికారులు మండలంలోని అంబవరం, కొత్తపల్లి, రేగులచలక, డీజీ.పేట, అయ్యవారిపల్లి, నల్లమడుగుల కొండబోయినపల్లిలో పర్యటించారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ



బియ్యం బ్యాగులను అందిస్తున్న దాతలు

కనిగిరి రూరల్: ఎన్ఆర్ఐ బండి రాజేష్, ఝాన్సీ దంపతులు స్థానిక గార్లపేట రోడ్డులోని వాసవి వృద్ధాశ్రమంలో రూ. 18 వేలు విలువ చేసే 11 రైస్ బ్యాగ్‌లను గురువారం అందచేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు కోటం శెట్టి మోహన్‌రావు, కాకర్ల మాధవరావు, దంతులూరి కరుణాకర్, విజేత విద్యా సంస్థల అధినేత పసుపులేటి అరుణోధర్ పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు

కనిగిరి రూరల్: వేసవిలో పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో గురువారం పర్యటించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ షరీఫుద్దీన్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని చెక్ పోస్టు వద్ద జరుగుతున్న ప్రధాన రహదారి పనులను పరిశీలించారు. వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా ఆర్అండ్‌బీ ప్యాచ్ వర్కులను వేగవంతంగా చేయాలని తెలిపారు.

## కురుగుట్ల వరమ్మకు మంత్రి సురేష్ నివాళి



ఆదరణ కూడికలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

టంగుటూరు: ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ కురుగుంట్ల సిల్వన్‌రాజు మాతృమూర్తి వరమ్మ ఇటీవల మృతి చెందారు. టంగుటూరులో గురువారం నిర్వహించిన ఆదరణ కూడికలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు సూదనగుంట వెంకటస్వామి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ సెక్రటరీ తన్నీరు వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్లకు సత్కారం



కనిగిరి: వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, మున్సిపల్ చైర్మన్



వెలిగండ్లలో సన్మానిస్తున్న ఎంపీపీ రామన మహాలక్ష్మి, సర్పంచ్ సురేష్

కనిగిరి రూరల్: వలంటీర్లు సేవాదృక్పథంతో పని చేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. మహేష్ బాబు అధ్యక్షతన వలంటీర్లకు సత్కారం జరిగింది. జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ మాట్లాడారు. వైస్ ఎంపీపీ గాలి బోయిన ధనుంజయ్, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పోలక సిద్దారెడ్డి, మర్తాల వెంకటేశ్వరెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి పాల్గొన్నారు.

వెలిగండ్ల: ఎంపీపీ రామన మహాలక్ష్మి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ రామచంద్రారావు, ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వై. నాగూర్‌యాదవ్, చిలకల నారాయణరెడ్డి, గంజి రవీంద్ర, కె. వెంకట్రామయ్య, కృష్ణారెడ్డి, రామలింగాపురం సర్పంచ్ గజ్జల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పీసీపల్లి: ఉత్తమ వలంటీర్లను సత్కరించేందుకు ఈ నెల 26న మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమణారెడ్డి తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదల కుటుంబాలకు ఆరోగ్య, ఆర్థిక భరోసా ఇస్తుందని కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి అన్నారు. మండలంలోని తిరగలదిన్నె గ్రామానికి చెందిన పిన్నిక వెంకట రమణయ్య రోడ్డు ప్రమాదానికి గురై ఒంగోలు వైద్యశాలలో చికిత్సపొందాడు. ఈసందర్భంగా అతనికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రు.45 వేలు మజూరు కాగా చెక్కును రమణయ్య కుటుంబ సభ్యులు పిన్నిక రత్తయ్యకు అందజేశారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇరువురికి రు.92 వేల చెక్కులను అందజేశారు. యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పిన్నిక రత్తయ్య, మాదిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, టి.వి. నరసారెడ్డి, పాలేటి ప్రేమ్, షేక్.సలీం, యం.అనంతరెడ్డి, పేరం కొండారెడ్డి పాల్గొన్నారు.

### నేడు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పామూరు: మండల కేంద్రమైన పామూరు 3వ సచివాలయం పరిధిలోని ఆల్ఫా స్కూల్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నారు. ఈమేరకు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ దాసరి హరిబాబు తెలిపారు.